batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

6 సెప్టెంబర్ 2026
ఆదివారం


## 7న చలో హైదరాబాద్ సన్నాహక సమావేశం

### ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 10న నిర్వహించే

మిగితా..2 లో





02

# టీచర్ల నియామకానికి మోకాళ్లడ్డుతుంది ఎవరు?

- నిజామాబాద్ జిల్లాలో నిలిచిన
- ప్రీప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ల నియామకం
- రాష్ట్రంలో అన్నీ జిల్లాలో పూర్తయిన నియామకాలు
- విద్యార్థులు వస్తున్న టీచర్లు లేని వైనం



నిజామాబాద్, బతుకమ్మ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నర్సరీ స్కూళ్లను ప్రారంభించ సంకల్పించిన విషయం తెల్సిందే. 2026-27 విద్యా సంవత్సరంలోనే ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రీ ప్రైమరీ స్కూళ్లను కొత్త విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా లోనూ 112 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసింది విద్యాశాఖ. అందుకనుగుణంగా విద్యార్థుల నుంచి అడ్మిషన్లను తీసుకున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థులు వస్తున్నా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేని పరిస్థితి నెలకొంది. జూన్ మాసంలో జిల్లాలోని 112 స్కూళ్లలో బోధన కోసం ఇన్ స్ట్రక్టర్ల నియామకానికి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అందుకనుగుణంగా దాదాపు 3 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. నర్సరీ స్థాయి కావడంతో ఇన్ స్ట్రక్టర్లతో పాటు ఆయాల నియామ కానికి నోటిఫికేషన్ విడుదలైంది. అప్పటి వరకు దరఖాస్తుల చేసుకున్న వారికి అర్హతల ఆధారంగా పోస్టింగ్ ఇవ్వాల్సి ఉండగా దానికి బ్రేక్ పడింది.దాదాపు మూడు నెలల కాలంగా ఇన్ స్ట్రక్టర్ల నియామకం నిలిచిపోయింది.

### రైస్ మిల్లర్ల సమస్యలపై

## ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి

### గడువులోపు సీఎంఆర్ ను ఎఫ్ సిఐకి అప్పగిస్తాం

#### కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్



02

కామారెడ్డి, బతుకమ్మ : రైస్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు. శనివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడు పప్పుల రాజేందర్ ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం మిల్లింగ్, బియ్యం అప్పగింతకు మిల్లర్లకు ప్రభుత్వం గడువు ఇచ్చిందన్నారు.

### వంద కోట్ల ఎస్ డీఎఫ్ నిధుల రద్దు

## కాంగ్రెస్ అభివృద్ధి వ్యతిరేక చర్య

### కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి,

### బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిలు ప్రజా కంటకులు

#### బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హెచ్చరిక



06

### ఉపాధ్యాయులు సహకరిస్తే

## సమస్యలన్నింటిని పరిష్కరిస్తా

### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి





కొడంగల్, బతుకమ్మ : రెండు సంవత్సరాలపాటు సహకరించి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్ల వంటి ఉపాధ్యా యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరుపేదల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టిన ఈ దశలో తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలబెట్టడానికి ఉపాధ్యాయు లంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహిం చిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహదారు కేశవరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయు డు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్క రించుకుని వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించి ఉపాధ్యా యులందరికీ

మిగితా..2 లో

### మీ సేవా కేంద్రం అడ్డాగా

## నకిలీ సర్టిఫికెట్లు

### గుట్టురట్టు చేసిన పోలీసులు

### బోధన్ లో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు





నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని "సహారా మీ సేవ కేంద్రం" లో నకిలీ ప్రభుత్వ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం, బోధన్ పోలీస్ సిబ్బంది కలిసి గుట్టురట్టు చేశారు. శనివారం నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో బోధన్ పట్టణ కేంద్రంలో

మిగితా..2 లో

# ఉపాధ్యాయులు సహకరిస్తే సమస్యలన్నింటిని పరిష్కరిస్తా





ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆర్థిక వెసులుబాటును బట్టి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. మిగతా శాఖలతో పోల్చితే విద్యా శాఖ ఆదర్శంగా నిలబడాలి. పిల్లల భవిష్యత్తుకు మార్గదర్శకులు మీరే. రెండేండ్లు సమయం ఇవ్వండి. రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడికి విజ్ఞప్తి చేస్తున్నా. రెండేండ్లలో సమస్యలన్నింటినీ సామరస్యంగా మీరు అడక్కుండానే పరిష్కరించే బాధ్యత నాది" అని స్పష్టం చేశారు. "తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక రోల్ మాడల్‌గా నిలబెడుదాం. అందుకు కథానాయకులు ఉపాధ్యాయులే. అందుకు ఉపాధ్యాయులంతా పునరంకితం కావాలి. ఇంట్లో సొంత పిల్లలను ఏ విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారో మీ వద్ద చదువుకుంటున్న విద్యార్థుల విషయంలోనూ అంతే శ్రద్ధ పెట్టాలి. ఉపాధ్యాయులపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వ సర్వీసులో మీరు 30 ఏళ్లకు పైగా సేవలందిస్తారు. రాజకీయ నాయకులం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మీముందుకొచ్చి పరీక్షలు రాయాల్సిందే. నేను చెప్పిన ప్రకారం చేయకుండా ఉంటే.. నిర్ణయం తీసుకోవలసింది మీరే. అందుకు మార్కులు వేయాల్సిందీ మీరే. మీ చేతిలోనే కలం ఉంది. మీ చేతిలోనే బలం ఉంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. "ఉపాధ్యాయులే వీధుల్లోకి వస్తే ప్రభుత్వానికి, రాష్ట్రానికి శుభ సూచకం కాదు. మిగతా శాఖలు వేరు. పిల్లల భవిష్యత్తుకు నిర్దేశకులు మీరు. మీరే ధర్నాలు చేస్తానంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నా. రెండేళ్లు సమయం ఇవ్వండి, ఉపాధ్యాయులు, లెక్చరర్లకు అణాపైసా కష్టం రానివ్వను. పీఆర్సీ, ఇంక్రిమెంట్‌లతో పాటు మిగతా సమస్యలు వేటిలోనూ చిన్న కష్టం రానివ్వను. సలహాదారు కేశవరావుతో కూర్చొని మాట్లాడండి. నన్ను విశ్వసించి సహకరించండి" అని విజ్ఞప్తి చేశారు."గత ప్రభుత్వంలో పదేండ్ల పాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. విధ్వంసం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే శక్తి ఉపాధ్యాయులపైనే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేల అడ్మిషన్లు పెరిగాయంటే ఆ గొప్పతనం ఉపాధ్యాయులదేనన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి వివాదం లేకుండా బదిలీల ప్రక్రియ పూర్తి చేశాం. జీవో 317 కింద తలెత్తిన సమస్యలను పరిష్కరించాం. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించాం. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే కాదు ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపించామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా కమిషన్ నియమించి ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురావడానికి ప్రయత్నం చేసింది. ఉపాధ్యాయుల ఆలోచనలను పరిగణలోకి తీసుకుని సాంకేతిక నైపుణ్యంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా మన్నారు.అలాగే లెక్చరర్లకు సర్వీసు నిబంధనల విషయంలోనూ ఎలాంటి ధోకా ఉండదు. సర్వీస్ రూల్స్ వేరు, విద్య విధానం వేరు. ఈ విషయంలో ఇంకా అనుమానాలు ఉంటే సలహాదారు కేశవరావు తో కూర్చొని మాట్లాడండి. ప్రభుత్వం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి. జీతభత్యాలు, పీఆర్సీ, ఇంక్రిమెంట్లు నష్టం కలగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది" అని విస్పష్టం చేశారు."ప్రపంచ వ్యాప్తంగా ఫోకస్ మారింది. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా లాంటి దేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. స్కిల్స్ తర్వాత ఇన్నొవేషన్ అండ్ ఎంప్లాయిమెంట్ వైపు దృష్టి సారించాలి. యూనికార్న్‌గా నిలబడాలి. ఏరోస్పేస్ రంగంలో స్టార్టప్ కంపెనీ స్కైరూట్ ఈనాడు ఎలాన్ మస్క్ కంపెనీతో పోటీ పడుతోంది. ఇన్నొవేషన్‌పై ఫోకస్ పెట్టాలన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు. విద్యా రంగంలో జాతీయ సగటులో 28 స్థానంలో ఉన్న తెలంగాణను 17వ స్థానానికి ఎదగడం ఉపాధ్యాయుల వల్లే సాధ్యమైంది. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేలకు పైగా విద్యార్థులు అధికంగా అడ్మిషన్లు తీసుకున్నారంటే ఆ విజయానికి టీచర్లే కారణమన్నారు. 30-35 ఏళ్లు కష్టపడి ప్రజలకు సేవలు అందించి రిటైరైన తర్వాత బెనిఫిట్స్ ఇవ్వకపోగా పదవీ విరమణ వయస్సును 58 నుంచి 61 చేయడం వల్ల 2025 నుంచి రిటైర్మెంట్లు మొదలయ్యాయి. గత ప్రభుత్వం దాదాపు 8 వేల కోట్ల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెడితే, ఎక్కడెక్కడ అవకాశం ఉందో అక్కడ నిధులను కూడదీసి వంద రోజుల్లో రూ. 6 వేల కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం చెల్లించాం" అని గుర్తుచేశారు.

# మీ సేవా కేంద్రం అడ్డాగా నకిలీ సర్టిఫికెట్లు

మీ సేవ సెంటర్ అడ్డాగా జరిగిన నకిలీ సర్టిఫికెట్ల తయారి చెలామని విషయాన్ని విలేకరుల సమావేశంలో కమిషనర్ సాయిచైతన్య వెల్లడించారు. సీపీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ సీసీఎస్ పోలీసులు, బోధన్ పట్టణ పోలీసులు కలిసి రాకాసిపేట్ పెద్ద మసీదు వద్ద గల సహారా మీ సేవ కేంద్రంలో తనిఖీలు నిర్వహించి రాకాసిపేట్ కు చెందిన మీ సేవ ఆపరేటర్ షేక్ వసీమ్, మీ సేవ యజమాని మహమ్మద్ ముక్రమ్ , ఇతరులతో కలిసి తన మీ సేవ సెంటర్ వద్ద, ఇంటిదగ్గర నకిలీ మీ సేవ సర్టిఫికెట్ లు తయారు చేసి ఇస్తున్నాడని గుర్తించారు. అట్టి సర్టిఫికెట్ లపై సంబందిత రబ్బర్ స్టాంప్ లు వేసి ఒరిజినల్ సర్టిఫికెట్ ల లాగా ఇస్తూ ఒక్కో సర్టిఫికెట్ కు రూ.5 వేల 10 వేల వరకు వసూలు చేసి పంచుకునేవారు. అట్టి సర్టిఫికేట్లను తీసుకున్నవారు మోసపూరితముగా ప్రభుత్వము నుండి లబ్ది పొందుటకు అట్టి నకిలీ సర్టిఫికేట్ లను ఉపయోగించినరని తెలిసినది. వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఐదు నకిలీ మీసేవ సర్టిఫికేట్ లు, ఇప్పటికే తయారు చేసి ఇచ్చిన 22 నకిలీ మీసేవ జనన ధృవీకరణ జిరాక్స్ పత్రాలు , 38 మీసేవ ఖాళీ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒక రబ్బర్ స్టాంప్, 13 నకిలీ టీసీ, బోనఫైడ్ లు, షాదీ ముబారక్ కు సంబంధించి తయారు చేసిన నకిలీ జిరాక్స్ కాపీలు 1 , నకిలీ సర్టిఫికెట్ల తయారీకి ఉపయోగించిన హెచ్ పి ల్యాప్‌టాప్ 1 , కలర్ ప్రింటర్ 1, సెల్ ఫోన్ రెండు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల పై తగు చర్యలు తీసుకొనబడునన్నారు. దర్యాప్తులో బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ, సీసీఎస్ సిఐ అజయ్, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ అనిల్, గంగప్రసాద్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్సై రామ్, కానిస్టేబుల్ గంగారాం, శివ కృష్ణ సీపీ అభినందించారు.

# రైస్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి

## గడువులోపు సీఎంఆర్‌ను ఎఫ్ సిఐకి అప్పగిస్తాం

## కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్

ప్రభుత్వం ఇచ్చిన గడువుకు అనుగుణంగా బియ్యంను ఎఫ్ సిఐకి అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇప్పటికే మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ప్రకటించారు. మిల్లర్లపై పదేపదే ఒత్తిడి తీసుకురావడం వల్ల మిల్లింగ్ వ్యవస్థ ఇబ్బందులకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజానిజాలు పరిశీలించకుండా మిల్లర్లందరినీ ఒకే కోణంలో చూడటం సరికాదన్నారు. రైస్ మిల్లర్లు, అధికారులు, నిపుణులతో సమావేశం నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. మిల్లింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందిస్తేనే రైతులు, మిల్లర్లకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీ సంతోష్, కోశాధికారి సుదర్శన్, కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు భూమేష్ గుప్త మాజీ కార్యదర్శి గౌరీ శంకర్, దోమకొండ బాన్సువాడ నాగరాజు రవీందర్ రాజేష్ రైస్ మిల్ అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 7న చలో హైదరాబాద్ సన్నాహక సమావేశం

చలో హైదరాబాద్ -- మహాధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈ నెల 7న సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ పిలుపునిచ్చారు. టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్ నందు నిర్వహించబోయే మహాధర్నా -చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ టీఎన్జీవో భవన్ లో సన్నాక సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, భాగస్వామ్య సంఘాల ముఖ్య నాయకులు విచ్చేస్తున్నందున జిల్లా నాయకులు, అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కో కన్వీనర్ శంకర్, కో చైర్మన్ రమేష్, ప్రవీణ్ కుమార్, ధర్మేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల నియామకానికి మోకాళ్లడ్డుతుంది ఎవరు?

ముందుగా ఇన్ స్ట్రక్టర్లను ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్హత కలిగిన వారిని తీసుకోవాలని ఉత్తర్వులు వచ్చాయి. అయితే చాలా మంది నిరుద్యోగులు గతంలో విద్యావాలంటీర్లుగా చేసిన వారు డీఎడ్, బీఈడి పూర్తి చేసిన వారు కూడా ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడంతో పేచి మొదలైంది. ముందుగా ఇంటర్మీడియట్ అనుకున్నప్పటికీ డీఈడి చేసిన వాళ్ళకు ప్రాధాన్యత ఇవ్వాలని తర్వాత ఉత్తర్వులు వచ్చాయి. ఆ ఉత్తర్వులే నిజామాబాద్ జిల్లాలో నియామకాలకు మోకాళ్లడ్డింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఇంటర్మీడియట్ స్థాయి మొదులకుని డీఈడి, బీఈడిలతో పాటు పీజీలు చేసిన వారు కూడా దరఖాస్తు చేసుకున్నారు. దాంతో అర్హత విషయంలో విద్యాశాఖ తర్జనభర్జన పడుతుంది. కొన్ని ప్రాంతాల్లో నియామకాలు జరిగినా అర్హుల విషయంలోనే విద్యాశాఖాధికారులు ఆచితూచిగా వ్యవహరిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ పెద్దాయన ఇన్ స్ట్రక్టర్ల నియామకంలో తన సిఫారసులు అమలు చేయలేదని ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. సదరు పెద్దమనిషి సిఫారసు చేసిన వారికి ఇన్ స్ట్రక్టర్ స్థాయిలో నియామకాలకు అవసరమైన అర్హతలు లేకపోవడంతో విద్యాశాఖాధికారులు తలలు పట్టుకుంటున్నారు. విద్యాశాఖలో ప్రీ ప్రైమరీ ప్రారంభించి పేద విద్యార్థులకు ఫీజుల నుంచి విముక్తి కలిగించి నాణ్యమైన విద్యను అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి పెద్ద తలకాయ సిఫారసులు మోకాళ్ళడ్డాయి. దానితో నియామకాలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు ఇన్ స్ట్రక్టర్ల నియామకాన్ని కొలిక్కి తేకపోవడంతో దరఖాస్తులు చేసుకున్న వారు కూడా ఎంఆర్ సీ, డిఈవో కార్యాలయాల చుట్టురా చక్కర్లు కొడుతున్నారు. తాము పాఠశాల విద్యాశాఖ సంచాలకులకు మెరిట్ లిస్టును పంపించామని, అక్కడి నుంచే జాబితా రావాల్సి ఉందని తప్పించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంలో నిరుద్యోగులు తమ గోడును ఎవరికి చెప్పుకోలేక సతమతమౌతున్నారు. విద్యార్థులకు గవర్నమెంట్ ప్రీ ప్రైమరీ స్కూళ్ళలో తరగతులు ప్రారంభం కాకపోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దమనిషి సిఫారసులు అమలు చేయాలా? పాఠశాల విద్యాశాఖ సంచాలకులు సూచించిన జాబితా ప్రకరం నియామకాలు చేయాలా? అని తలలు పట్టుకుంటున్నారు అధికారులు.

# నిజామాబాద్ ఎంసిహెచ్ నుంచి బాలుడి కిడ్నాప్

## సీసీటీవీ ఫుటేజిలో రికార్డయిన దృశ్యాలు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రం నుంచి మూడేళ్ల బాలుడు మిస్సింగ్ అయ్యాడు . ఈ సంఘటన శనివారం జరిగింది. బాల్కొండ మండలం నాగేపూర్‌కు చెందిన సంధ్యారాణి--నరేష్ దంపతులకు నియాన్స్, వేదాన్ష్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంధ్యారాణి మూడవ కాన్పు కోసం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రి అనుబంధ ఎంసిహెచ్ కు వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న సమయంలో వేదాన్ష్ (3) అదృశ్యం అయ్యారు. చాక్లెట్ ఇస్తానంటూ ఓ మహిళ బాలుడిని తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యుల అనుమానం వ్యక్తం చేస్తుండగా ,అన్న నియన్ష్ ముందే ఓ మహిళ వేదాన్ష్ తీసుకెళ్లిందని చెపుతుండటం గమనార్హం. వేదాన్ష్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన చెందుతున్నారు. బాబు కనిపించకపోవడంతో భాధితులు 112 సమచారం అందించారు. నగర ఒకటవ టౌన్ పోలిసులు ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఒక మహిళ ఇద్దరు పిల్లలను చాక్లెట్ ఆశ చూపుతూ గేటు వైపు తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజిలో రికార్డయ్యాయి. నిజామాబాద్ జిజిహెచ్ నుంచి చిన్నారుల మిస్సింగ్ ఘటనలు చాలా జరిగాయి. గతేడాది ప్రారంభమైన నిజామాబాద్ ఎంసిహెచ్ లో బాలుడు కిడ్నాప్ జరుగడం తొలిసారి. ఆసుపత్రిలో భద్రతా వైఫల్యంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మూడేళ్ల చిన్నారి ఎక్కడున్నాడన్నదే ఇప్పుడు మిస్టరీగా మారింది. స్థానికంగా ఆర్ పి రోడ్డులో, బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డులో సిసి కేమోరాలను పరిశీలిస్తున్నారు.

### ఆసుపత్రి ఎదుట నిరసన

బాలుడి మిస్సింగ్ పై కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. తమ పిల్లాడి ఆచూకీ తెలుపాలంటూ కుటుంబ సభ్యులు రోధించడం అందరినీ కలిచివేసింది. కాన్పు కోసం వస్తే ఆసుపత్రిలో బాలుడిని ఎత్తుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యుల్లో భరోసా నింపారు. పిల్లాడి ఆచూకీ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి గాలిస్తున్నామని తెలిపారు. దాంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

## అక్రమంగా తరలిస్తున్న

# టేకు కలప స్వాధీనం

## ముగ్గురిపై కేసు నమోదు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ పరిధిలోని మల్లారం బీట్ గుండారం చౌరస్తా ప్రాంతంలో జిల్లా అటవీశాఖ అధికారి ఆదేశాను సారం టాస్క్ ఫోర్స్ అదికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా అక్రమంగా తరలిస్తున్న అటవీ టేకు కలప రూ.73,210 ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన ఆటో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని నార్త్ ఎఫ్ ఆర్ వో సంజయ్ గౌడ్ తెలిపారు. అక్రమంగా కలప రవాణా చేస్తున్న నిజామాబాద్ నగరానికి చెందిన అబ్రహర్ అలీ ఖాన్, మహమ్మద్ ముక్తార్, సద్దాం షేక్ లపై కేసు నమోదు చేశామన్నారు. ఘటనకు సంబంధించి చట్టపరమైన చర్యలు చేపడుతూ తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. అటవీ సంపదను అక్రమంగా రవాణా చేయడం, నిల్వ చేయడం ,విక్రయించడం చట్టరీత్యా నేరమని అటవీశాఖ అధికారులు తెలిపారు.

బతుకమ్మ
6 సెప్టెంబర్ 2026 ఆదివారం

# ప్రజా సమస్యలపై పోరాటం మరింత ఉధృతం చేస్తాం..




నిజామాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బిగాల గణేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పోరాటంలో భాగంగా శనివారం నిజామాబాద్ నగరంలో యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వెయ్యి మందికి పైగా యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాత కలెక్టర్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఫూలాంగ్ ఎక్స్ రోడ్, వర్ని ఎక్స్ రోడ్, ఖిల్లా ఎక్స్ రోడ్, పవన్ టాకీస్ రోడ్, నెహ్రూ పార్క్, బస్ స్టాండ్ మీదుగా సాగి తిరిగి పాత కలెక్టర్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్‌గా మారిందని, ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు. ఏ ప్రభుత్వానికైనా సర్దుబాటు చేసుకునేందుకు కొంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో కేసీఆర్ వేచి చూశారని, అయితే ప్రజా సమస్యలు తీవ్రమవుతుండటంతో పోరాట బాట పట్టక తప్పలేదన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగుల తరఫున బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ వంటి హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరుద్యోగ యువతకు వెంటనే స్పష్టమైన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనతో పోల్చి చూస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు, పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏర్గట్ల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



బతుకమ్మ,ఏర్గట్ల; ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండాల ముత్తెన్న,గ్రామ కమిటీ సభ్యులు విచ్చేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, ఉపాధ్యాయుని ఎవరైతే గౌరవిస్తారో వారు ఉన్నతమైన స్థానాన్ని ఆక్రమిస్తారని,తల్లిదండ్రుల తర్వాత గురువు అంత గొప్పవాడని తెలియజేశారు,విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన మంచి మాటలు విని పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకురావలసిందిగా విద్యార్థులకు తెలపడం జరిగింది.సభాధ్యక్షులు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి, మాట్లాడుతూ గురువులను గౌరవించడం అనాదిగా వస్తున్న సంస్కృతి అని అలాంటి సంస్కృతిని ప్రతి ఒక్క విద్యార్థి పాటించి ఉపాధ్యాయుల ఆశీస్సులను పొందాలని, ఎవరైతే ఉపాధ్యాయులు చెప్పిన మాటలు తూచా తప్పకుండా వింటారో అట్టి విద్యార్థులు భవిష్యత్తులో గొప్పవారు అవుతారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండాల ముత్తెన్న,చేతుల మీదుగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్,ప్రసాద్, విజయ్,రాజనర్సయ్య, రాజేందర్,గంగాధర్,ప్రవీణ్ శర్మ,ట్వింకిల్,గంగా మోహన్,జ్యోతి,సమత, సబిత,కృష్ణవేణి,శ్యామల, రిషిక,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల పాఠశాలలో విద్యార్థులకు బూట్లు, సాక్సు,ల పంపిణీ

## ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి



బతుకమ్మ,ఏర్గట్ల; ఏర్గట్లమండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులకు బూట్లు, సాక్సులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలిపారు.ప్రభుత్వం నుంచి విద్యార్థులకు బూట్లు, సాక్సులు వచ్చాయని, వాటిని వెనువెంటనే విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు వెల్లడించారు. విద్యార్థులు యూనిఫాంలో చక్కగా కనిపించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షూస్ అందజేస్తోందని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ప్రతిరోజు విద్యార్థులు షూస్ ధరించి స్కూల్ కి రావాలని సూచించారు.యూనిఫామ్ సక్రమంగా ధరించడం, షూస్ వేసుకోవడం, సమయపాలన పాటించడం వంటివి క్రమశిక్షణకు సూచనలని తెలిపారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. షూస్ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీరుద్దీన్,ప్రసాద్, సమిత,విజయ్,రాజేందర్, రాజనర్సయ్య,గంగాధర్, సబిత,జ్యోతి,ట్వింకిల్ కుమార్,గంగా మోహన్, శ్యామల,రిషిక,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బోర్లం ఆదిబసవేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు

## ఆదిబసవేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న శ్రావణి దేవేందర్ రెడ్డి



బాన్సువాడ బతుకమ్మ : శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి స్వయంభూ శ్రీ ఆదిబసవేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం బోర్లం మఠాధిపతి సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం పొందారు.ఈ కార్యక్రమంలో సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్, ఆలయ వేద పండితులు శ్రీధర్ స్వామి, గుర్లింగ్ రాజ్ పటేల్ స్వామి, మంజునాథ్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఉపాధ్యాయు దినోత్సవం సందర్భంగా రుద్రూర్ గాంధీ స్కూల్, అంగన్వాడీ స్కూల్ టీచర్లకు రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు సునంద, రాధ, గంగా శంకర్, ఆతర్, శివ కుమార్, అంగన్వాడీ టీచర్లు గైని గంగామణి, పెండ్యాల సావిత్రి, గట్టు సునంద, బండారి గంగామణి, పత్తి ప్రతిమ, దండు పద్మ, మంత్రి రూప తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలి

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి




బాన్సువాడ బతుకమ్మ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పోచారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ సరుకులు పొందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేసే సంబంధిత సంక్షేమ కార్యక్రమాలకు అర్హత నిర్ధారణలో ఉపయోగపడేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ ఏదైనా కారణంతో సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందని కుటుంబాల వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం వారికి కూడా ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో బీఆర్ఎస్ మహా ధర్నా





**అంబేద్కర్ చౌరస్తా నుంచి తాడ్కోల్ వరకు బీఆర్ఎస్ ర్యాలీ..**

**1,000 రోజులు గడిచినా హామీలు అమలు కాలేదంటూ బీఆర్ఎస్ నిరసన.**

**ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత స్కూటీలపై మహా ధర్నా.**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి.**

**బీఆర్ఎస్ నాయకుల డిమాండ్.**

బాన్సువాడ బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం బాన్సువాడ పట్టణంలో మహా ధర్నాలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి తాడ్కోల్ చౌరస్తా వరకు వెళ్లారు. అనంతరం తిరిగి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, 2 లక్షల ఉద్యోగాల హామీ, మహిళలకు ఉచిత స్కూటీ వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అయితే అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని నిరసనకారులు పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి, ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఫీజులు చెల్లించేందుకు విద్యార్థులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచిత స్కూటీ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు..ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి : బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవట్టి సాయిబాబా. ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉండటంతో కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బందికి నెలల తరబడి జీతాలు అందడం లేదని, అద్దెలు, విద్యుత్ బిల్లులు, యూనివర్సిటీ ఫీజులు తదితర ఖర్చులు భరించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గతంలో సుమారు 960గా ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఖ్య ప్రస్తుతం దాదాపు 650కు తగ్గిందని ఆయన తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని కళాశాలలు మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ కళాశాలలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో కీలకంగా ఉన్నాయని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉన్నత విద్యకు భరోసాగా నిలుస్తుందని, బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించామని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు పెండింగ్ బకాయిలను కూడా పూర్తిగా చెల్లించాలని సాయిబాబా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, నాయకులు జుబేర్, అంజిరెడ్డి, మోరల్ శ్రీనివాస్‌రావు, రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, ప్రొసీడింగ్స్ అందజేశారు. శనివారం బాన్సువాడలోని తన స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యానికి చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసాగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఎజాజ్, హకీమ్, గౌస్, అబ్దుల్ వహాబ్, చంద్రశేఖర్, బాబా, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు

## మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం



సదశివ నగర్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మర్కల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతిప్రజ్వలన చేసి, కార్యక్రమం ను ఆరంభించారు. తధనంతరం ఉపాధ్యాయ దినోత్సవ గొప్పదనాన్ని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి కి అందించిన సేవలను గురించి వివరించారు. తర్వాత విద్యార్థులు ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. గురువులందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే . వనజ, సభ్యులు ప్రియాంక అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌కు తరలిన నసురుల్లాబాద్ బీజేపీ శ్రేణులు

**పట్టా భూములను 22ఏలో చేర్చడంపై బీజేపీ ఆగ్రహం. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలి.**



బాన్సువాడ బతుకమ్మ : 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు మద్దతుగా నసురుల్లాబాద్ మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పేద, మధ్యతరగతి ప్రజల ప్రైవేట్ పట్టా భూములు, ఇళ్లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. 22ఏ జాబితాలో భూములు చేరడంతో అత్యవసర పరిస్థితుల్లో వాటిని విక్రయించుకోలేకపోవడంతో పాటు బ్యాంకు రుణాలు పొందలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ధరణి పోర్టల్‌తో పోలిస్తే ప్రస్తుతం అమల్లోకి తీసుకొచ్చిన భూ భారతి ద్వారా ప్రజల భూములపై మరిన్ని వివాదాలు తలెత్తుతున్నాయని విమర్శించారు. బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న రెండు రోజుల మహాదీక్షకు తమ మండల కమిటీ తరఫున పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 22ఏ నిషేధిత భూముల జాబితాను రద్దు చేయాలని, భూ అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పయ్యాల శంకర్ గౌడ్, నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు, బీర్కూర్ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, బాన్సువాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి సమల నాగరాజు, నసురుల్లాబాద్ లక్ష్మణ్, నాగరాజు, ఓబీసీ మండల అధ్యక్షుడు సాయిలు, సచిన్ యాదవ్, భూమేష్, పురుషోత్తం, పోచిగొండ హనుమాన్లు సేట్, సాయి, బలరాం, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించవద్దు

**డీజే నిర్వాహకులకు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ హెచ్చరిక**



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నిర్వాహకులు వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ నిబంధనలు, షరతులను తప్పనిసరిగా పాటించాలని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, 5వ టౌన్ సునీల్ లు సూచించారు. శనివారం డీజే నిర్వాహకులు తరుణ్, అరవింద్, సాయి, రంజిత్, ఆదిత్యలను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎస్సైలు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన నిబంధనలు, షరతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా డీజేలను వినియోగించరాదని వారికి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ మెడలు వంచే వరకు పోరాటం

**ఛలో ఇందిరాపార్క్ దీక్షలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..**

ఇందల్వాయి, బతుకమ్మ : రాష్ట్రంలోని రైతులు, అమాయకుల భూములను రాష్ట్ర ప్రభుత్వం 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన దీక్షకు ఇందూరు నుంచి భారీగా తరలివెళ్లారు. అంతకుముందు దీక్షకు వెళ్లే వాహనాలకు ఇందలవాయి టోల్గేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ మెడలు వంచే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అమాయక ప్రజల భూములతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని 22 ఏ చట్టం చెబితే... ఈ ప్రభుత్వం మాత్రం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.



# కేసీఆర్ పూర్తి చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేస్తూ 'రిబ్బన్ రెడ్డి' గా మారిన రేవంత్ రెడ్డి

- కేసీఆర్ హయాంలో 2,02,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇచ్చి 1.60 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.
- రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన కొత్త ఉద్యోగాలు కేవలం 16,978 మాత్రమే అందుకు అసెంబ్లీ రికార్డులే సాక్ష్యం.
- విద్యా భరోసా కార్డ్ ఏదీ? ఉచిత స్కూటీలు ఏవీ? కాంగ్రెస్ నాయకులను నిలదీయండి.
- రూ. 12,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలను దెబ్బతీసే జీవో 69ని వెంటనే రద్దు చేయాలి.
- జెన్-జీ తిరుగుబాటు తప్పదు..
- యువత ఆగ్రహానికి రేవంత్ రెడ్డికి రాజకీయ రిటైర్మెంట్ ఖాయం.
- తెలంగాణ లో ప్రజాపాలన కాదు.. చంద్రబాబు పచ్చపాలన నడుస్తుంది.
- విద్యార్థులకు,యువతకు ఇచ్చిన హామీలపై 'కాంగ్రెస్ బాకీ కార్డ్' విడుదల.
- కాంగ్రెస్ సర్కార్‌పై యువత తీర్మానాల ఆమోదం.
- కాంగ్రెస్ 'యూత్ డిక్లరేషన్' మోసాలపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.



భీమ్ గల్, బతుకమ్మ :బీయర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీ. ఎం కేసీఆర్ నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసిన ఫ్లైఓవర్ బ్రిడ్జ్ లకు రిబ్బన్ కట్ చేసి, ఆయన ఇచ్చిన ఉద్యోగ నోటిఫికెషన్లకు తాను చేసినట్లు కటింగులు ఇచ్చు కొంటూ,రిబ్బన్లు కట్ చేస్తున్న సీ.ఎం రేవంత్ రెడ్డి, రిబ్బన్ రెడ్డిగా మారడాని మాజి మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని భీమ్‌గల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల భారీ ర్యాలీ, "విద్యార్థి, నిరుద్యోగ సదస్సు"లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, నిరుద్యోగులనిద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నిలువునా మోసం చేసిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సదస్సుకు ముందు పట్టణంలో లో విద్యార్థులు, యువతీయువకులు వేలాదిగా తరలివచ్చి చేపట్టిన భారీ బైక్ ర్యాలీ విజయవంతం కావడంపై ఆయన యువతకు, పార్టీ శ్రేణులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

గత పదేళ్ల కేసీఆర్ పాలనలో బాల్కొండ నియోజకవర్గంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఆయన వివరించారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 నూతన గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు , 3 గవర్నమెంట్ జూనియర్ కాలేజీలను మంజూరు చేయించి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేశామన్నారు. భీమ్‌గల్, మోర్తాడ్ వంటి కేంద్రాల్లో 'న్యాక్' (ఎన్ ఏ సీ) ద్వారా యువతకు ఉచిత సాంకేతిక శిక్షణ ఇప్పించి నైపుణ్య ధ్రువీకరణ పత్రాలతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించామని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల కోసం నియోజకవర్గంలో ఉచిత కోచింగ్ శిబిరాలు నిర్వహించి, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందించామని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం 2,32,328 ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతులు రాగా, 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అందులో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాలను కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా భర్తీ చేసిందని, మరో 42,652 పోస్టులకు రాత పరీక్షల వరకు ప్రక్రియను పూర్తి చేసిందన్నారు.

అధికారంలోకి రాగానే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇటీవల అసెంబ్లీ 8వ సెషన్‌లో ఎమ్మెల్యే కేటీఆర్ అడిగిన ప్రశ్నకు (నం. 1649) స్వయంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారని, అందులో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 31,798 పోస్టులకు 16 నోటిఫికేషన్లు ఇచ్చి అందులో కాంగ్రెస్ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేసింది కేవలం 16,978 ఉద్యోగాలేనని అసెంబ్లీ సాక్షిగా ఉప ముఖ్యమంత్రి బట్టి సమాధానం ఇచ్చారన్నారు.

ప్రభుత్వం భర్తీ చేసినట్లు చూపుతున్న 67,763 పోస్టులలో.. ఏకంగా 50,785 ఉద్యోగాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి నియామక ప్రక్రియ పూర్తి చేసినవేనని దీనివల్ల స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల వీడియోలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ ఎమ్మెల్యే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

కళాశాలలకు వెళ్లే ప్రతి యువతికి ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తామని ప్రియాంక గాంధీ సమక్షంలో రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించి, నేడు ఒక్క విద్యార్థినికి కూడా ఇవ్వకుండా విస్మరించారన్నారు.

ఉన్నత విద్యాభ్యాసం, ల్యాప్‌టాప్‌లు, ఐపాడ్‌ల కొనుగోలుకు ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల బ్యాంక్ గ్యారెంటీ విద్యా భరోసా కార్డు ఇస్తామని భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి సంతకాలతో గ్యారెంటీ కార్డులు పంపిణీ చేసి, అధికారంలోకి వచ్చాక దాన్ని తుంగలో తొక్కారన్నారు.

గత మూడు విద్యా సంవత్సరాలుగా రూ. 12 వేల కోట్ల రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు మూతపడి పేద విద్యార్థుల చదువులు ఆగిపోతాయని హెచ్చరించారు.

మండలానికి ఒక "తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్" ఏర్పాటు చేస్తామన్న హామీ అటకెక్కిందని, యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన 10వ తరగతి పాసైన వారికి రూ. 10 వేలు, ఇంటర్‌కు రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50 వేలు, పీజీకి రూ. 1 లక్ష, పీహెచ్‌డీ పూర్తిచేసిన వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం హామీలను పూర్తిగా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. చదువుకుని ఉద్యోగం లేని యువతకు నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని వేముల అన్నారు. ఈ లెక్కన రేవంత్ సర్కార్ ఇప్పటికే ఒక్కో నిరుద్యోగికి రూ. 1,32,000 బాకీ పడిందన్నారు.గతంలో రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటించిన హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలోనే.. నేడు న్యాయమైన ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువతపై పోలీసులు దారుణంగా లాఠీచార్జీలు చేసి జైళ్లకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల అవకాశాలను దెబ్బతీసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 69ని వెంటనే రద్దు చేయాలని, విద్యార్థులపై నిర్బంధాన్ని విడనాడాలనీ ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రాజెక్టులు, వ్యవసాయం, విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ సర్కార్ నాశనం చేసిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ హయాంలో రెప్పపాటు కోత లేకుండా నిరంతర విద్యుత్ అందగా, నేడు మళ్లీ పల్లెల్లో, పొలాల్లో ఇన్వర్టర్లు, మోటార్ల కష్టాలు మొదలయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షసాధింపు చర్యలతో గోదావరి జలాలను ఒడిసిపట్టకుండా సదర్మట్, ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల ద్వారా నీటిని కిందికి వదిలేస్తూ ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయేలా చేస్తున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో మెనూ సక్రమంగా అమలు కాక, పురుగుల అన్నం తిని విద్యార్థులు రోజూ ఆస్పత్రుల పాలవుతున్నారన్నారు . రేవంత్ రెడ్డి పాలన చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సాగుతోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగులు ఈ సదస్సులో డిమాండ్లు, తీర్మానలను చేశారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన వేలాది మంది విద్యార్థులు, యువత చేతులెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కింది డిమాండ్లను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భాగంగా 1. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ప్రకారం మూడేళ్ల కాలానికి గాను తక్షణమే రూ.6 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని, 2. అధికారిక జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలని, 3. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4,000 చొప్పున ఇప్పటివరకు పేరుకుపోయిన రూ. 1,32,000 బకాయిలను వెంటనే చెల్లించి, భృతిని నిరంతరం కొనసాగించాలని, 4. ప్రైవేట్ సంస్థల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని అమలు చేయాలని, 5. యూత్ కమిషన్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికీ రూ. 10 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని, 6. విద్యార్థినులకు తక్షణమే ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇచ్చి, విద్యార్థులందరికీ రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు పంపిణీ చేయాలని, 7. పెండింగ్‌లో ఉన్న రూ. 12,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 8. బాసర తరహాలో మరో 4 నూతన ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసి, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 9. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే జీవో 69ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్న పలు డిమాండ్లు, తీర్మానలను ఏకగ్రీవంగా చేసారు.



ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏకమై పోరాడి కేంద్ర మంత్రులనే గద్దె దించిన చరిత్ర దేశ యువతకు ఉందని, జెన్-జీ యువత ఆగ్రహాన్ని రేవంత్ సర్కార్ తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో యువతే ఏకమై రేవంత్ రెడ్డికి రాజకీయ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపడం ఖాయమని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి పోరాటాన్ని ఉధృతం చేస్తుందని పునరుద్ఘాటించారు.





## కేర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో ని కేర్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లను కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, ప్రిన్సిపాల్ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు విద్యార్థులు కూడా సపరిపాలన కార్యక్రమంలో భాగంగా పాఠాలు చెప్పారు అద్వితీయ ప్రదర్శన ఘనపరిచిన ఇద్దరు విద్యార్థులు శేఖర్, దేవికలను బహుమతులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తో పాటు ప్రిన్సిపల్ నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, కళాశాల బాధ్యులు సందేశ్ కొయ్యాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు

### నిర్మల హృదయ హై స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నగరంలోని సుభాష్ నగర్ లోని నిర్మల హృదయ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞత, ప్రేమ, బాధ్యతాభావాన్ని ప్రతిబింబించేలా ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా సింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఇన్నాల్ళు, తెలుగు మీడియం ఇన్‌చార్జ్ సిస్టర్ సుందరీలు పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులకు తమ విలువైన సందేశాలను అందించారు. ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజ నిర్మాణానికి సంబంధించిన గొప్ప సేవా బాధ్యత అని అన్నారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రేమ, అంకితభావం, సహనం, సేవా దృక్పథంతో పనిచేయాలని ఉపాధ్యాయులను ప్రేరేపించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, మానవత్వం, దేశభక్తిని పెంపొందించాలని అన్నారు. విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు కాబట్టి, వారిని జ్ఞానం, నైపుణ్యం, నైతిక విలువలతో తీర్చిదిద్దడం ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల ప్రేమ, గౌరవం కృతజ్ఞతలను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, పాటలు, ప్రత్యేక ప్రదర్శనల ద్వారా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## వినియోగదారుల హక్కుల అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్‌ను నిజామాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నవిత, నేషనల్ జనరల్ సెక్రటరీ సాంబరాజు చక్రపాణి లు ముఖ్య అతిథులుగా పాల్గొని అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలను వినియోగించడం, కల్తీ ఆహారాన్ని నిరోధించడం, మోసపూరిత వ్యాపార పద్ధతులపై అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రజల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 6 నుండి 20 వరకు పక్షం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థులు పట్ల శాపం గా మారిన జిఓ 97ను వెంటనే రద్దు చేయాలి





### మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నందిపేట్, బతుకమ్మ. పాలిటెక్నిక్ విద్యను విలీనం చేసే కుట్ర కేవలం భూముల కోసమే అని మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి విమర్శించారు. శనివారం నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పోరాటంలో భాగంగా నందిపేట్ మండల కేంద్రం లో, పాలిటెక్నిక్ విద్యార్థులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీవివేకానంద చౌరస్తా నుండి నంది విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జిఓ 97 విద్యార్థుల పాలిట శాపం గా మారింది విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా కక్ష సాధిస్తుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు, ఇవ్వడం లో విఫలం అయినట్లు మండిపడ్డారు. , ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతుంటే సిఎం విద్య శాఖ మంత్రి ఐయి ఉండి కనీసం తొంగి చూడని దుస్థితి లొవున్నాం అని విమర్శించారు . ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ వంటి హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు సృష్టించేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనతో పోల్చి చూస్తే చేసింది 0,అని రానున్న రోజుల్లో తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం, కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు, పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దదన్నగారి విఠల్ రావు. రాజారామ్ యాదవ్, నందిపేట్ మండల్ అధ్యక్షులు మాచర్ల సాగర్, మాజీ అధ్యక్షులు నక్కల భూమేష్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు వార్డ్ మెంబెర్ ఫషా, విద్యార్థి నాయకులు అభిలాష్, వెల్మల్ రాజన్న, కెజి సురేష్ లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద కోట్ల ఎస్ డీఎఫ్ నిధుల రద్దు కాంగ్రెస్ అభివృద్ధి వ్యతిరేక చర్య

### కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిలు ప్రజా కంటకులు

### బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హెచ్చరిక

ఆర్మూర్, బతుకమ్మ : వంద కోట్ల ఎస్ డీఎఫ్ నిధుల రద్దు కాంగ్రెస్ అభివృద్ధి వ్యతిరేక చర్య అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్మాణ దశలో నిలిచిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ భవన్ ను జీవన్ రెడ్డి శనివారం సందర్శించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను అడ్డుకుని, నిర్మాణాలను నిలిపివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిలు ప్రజా కంటకులుగా మారారని ఆయన ధ్వజమెత్తారు. వినయ్ రెడ్డి అవినీతిలో అందనంత ఎత్తుకు ఎదిగి పైసా వసూల్ రెడ్డిగా, రాకేష్ రెడ్డి సొల్లు కబుర్లు చెప్పడంలో సుప్రసిద్ధులు నిలిచి మంగళం శీనుగా ప్రజల గుర్తింపు పొందారని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం వీరికి గిట్టదన్నారు. రాకేష్ రెడ్డి, వినయ్ రెడ్డి లు ఆర్మూర్ నియోజక వర్గానికి శనిలా పట్టి పీడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దయతో తాను వందకోట్ల రూపాయల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్(ఎస్ డీఎఫ్) నిధులను మంజూరు చేయించి అట్టి నిధులతో నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేపట్టినట్లు జీవన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామంలో 30లక్షలతో అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టామన్నారు. ఇప్పటికే 15లక్షల పనులు పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. కానీ ఈ భవన్ నిర్మాణం పూర్తి అయితే కేసీఆర్ కు, జీవన్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని కనీసం శిలాఫలకం కూడా వేయకుండా అడ్డుపడిన కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి, ఆయనకు పరోక్షంగా వత్తాసు పలికిన బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిలు కలిసి ఎస్ డీఎఫ్ నిధుల మంజూరు ఉత్తర్వులనే రద్దు చేయించారని ఆయన మండిపడ్డారు. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పార్టీకి అధికారం లేదని, అధికారం ఉన్న కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి ఎమ్మెల్యే కాదుకదా వార్డు మెంబర్ కూడా కాదని, దీంతో ప్రోటోకాల్ కూడా లేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ వీరిద్దరితో నియోజక వర్గానికి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కాగా ఎస్ డీఎఫ్ నిధుల రద్దుపై కాంగ్రెస్, బీజేపీలు అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డిలు గ్రామాలకు వస్తే తరిమికొట్టండి అని ఆయన పిలుపునిచ్చారు. రాంపూర్ గ్రామంలో నిర్మాణం నిలిచిపోయిన అంబేద్కర్ భవన్ ను పూర్తి చేయాలన్నారు. లేకుంటే దళితులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తానని జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మురళీ సార్ తపన విద్యార్థి భవిష్యత్తు కోసమే



బాల్కొండ బతుకమ్మలిఉపాధ్యాయుడు మురళీ విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పే గురువు. తప్పును సరిదిద్ది సరైన మార్గంలో విద్యార్థిని నడిపించే మార్గదర్శకుడు ఈ ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడు మురళీ తపన విద్యార్థి భవిష్యత్తు కోసమే. ఒక ఉపాధ్యాయుడు పిల్లవాడి తప్పును సరిదిద్ది క్రమశిక్షణ నేర్పే బాధ్యత ను కోల్పోతే రేపటి సమాజం ఆటవిక సమాజం మారుతుందని గ్రహించిన ఉపాధ్యాయుడు మురళీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి ప్రతి విద్యార్థి సమాగ్రాభివృద్ధి, వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు మురళీ ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి పరామర్శ..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ హైదరాబాద్ లో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా శనివారం నిజామాబాద్ నగర తొలి మేయర్, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ ఆయన ఇంటికి వెళ్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ ను పరామర్శించి ఆయన ఆరోగ్యం విషయం పై బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క అశోక్, బర్ల చిట్టి, ప్రవీణ్, చింతల శ్రీను, శివ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన
# జీఓ 97ను వెంటనే రద్దు చేయాలి

### బీఆర్ఎస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాజిరెడ్డి జగన్



డిచ్‌పల్లి, బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 97 వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులు, యువకుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాజిరెడ్డి జగన్ అన్నారు. 'విద్యా భరోసా' పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాజిరెడ్డి జగన్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ కళాశాలల విద్యార్థులు, బాధితులైన యువకులతో కలిసి డిచ్‌పల్లి మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ "జిఓ 97 వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా, విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి రాబోయే 8వ తేదీ వరకు ప్రతీ ఒక్కరూ ఇదే ఉత్సాహంతో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. ర్యాలీని విజయవంతం చేసిన వివిధ కళాశాలల విద్యార్థులకు, యువకులకు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, మండలాల ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీరడి పద్మారావు, సాంబార్ మోహన్, దేవేందర్, హరి, సాయన్న, శక్కరికొండ కృష్ణ, లింగం, సురేష్, పాశం కుమార్, సుధాకర్, పార్టీ శ్రేణులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి



నందిపేట్ బతుకమ్మ.:రైతులని ఇబ్బందుల పాలు చేస్తున్న యూరియా యాప్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్ డిమాండ్ చేశారు. శనివారం నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించరు ఈసందర్భంగా నందిపేట్ మండలఅధ్యక్షులు మాచర్ల సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ప్రత్యేకంగా నందిపేట్ మండలంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తూ కేంద్ర రాష్ట్ర యూరియా యాప్ విధానం వల్ల పెనంలో నుంచి పోయిలో పడిన విధంగా రైతుల పరిస్థితి ఉందన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నుంచి పడిగాపులు కాయడం బాధాకరమని అన్నారు.ఈ దుష్ట కాంగ్రెస్ పాలనలో రైతులు విత్తనాల కోసం యూరియా కోసం కాంప్లెక్స్ ఎరువుల కోసం కొనుగోలు కేంద్రాల కోసం రైతుబంధు కోసం రైతు బీమా కోసం బోనస్ కోసం ఎదురుచూసి ఎదురుచూసి మానసిక వేదన అనుభవిస్తున్నారని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డ చరిత్ర లేదు రైతులను ఇంతగా ఇబ్బంది పెడుతూ వారిని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. రైతుల సాగునీటి ఇబ్బందులను తీర్చడానికి వెంటనే గుత్తి ఎత్తిపోతల పంపులు ప్రారంభించి వాటి ద్వారా నీటిని అందించాలని లేకపోతే భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించా రు.నీటిపారుదల ప్రారంభించని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రారంభిస్తారాని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలోవార్డ్ మెంబర్ పాషా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో
## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్ సింగ్, గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ రత్నకుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయాలతో జుక్కల్ హైస్కూల్‌కు ఘనత

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు







జుక్కల్, బతుకమ్మ, : జుక్కల్ మండల కేంద్రంలో హైస్కూల్లో రెండు అదనపు గదులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి కలెక్టర్లు, డాక్టర్లు కావాలని అయినా కోరారు. విద్యార్థులు బాగా చదివితేనే జుక్కల్ హైస్కూల్ పేరును నిలబెడతారని అయినా అన్నారు. గతంలో పదో తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి ర్యాంకులు సాధించారని ఆయన గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థులు బాగా చదివితేనే మంచి ర్యాంకులు వస్తాయి, చదవకుండా చెడు వ్యసనాలకు లోనై తల్లి తండ్రుల, గురువులకు చెడ్డ పేరును తేవద్దని ఆయన హితువు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసమే నాయనమైన భోజనం, విద్యను అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జుక్కల్ గ్రామ సర్పంచ్ సావిత్రి సాయి గౌడ్ మాట్లాడుతూ జుక్కల్ హై స్కూల్ జిల్లాలోనే మంచి పేరును గుర్తింపు తెచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదువాలని,మధ్యశీ, డ్రగ్ స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. బాగా చదివితే మంచి ర్యాంకులు వస్తాయని అప్పుడు డాక్టర్లు, కలెక్టర్లు అవుతారని ఆయన అన్నారు. గతంలో హైస్కూల్లో పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించారని ఆయన అన్నారు. మంచి ర్యాంకులు వస్తేనే తల్లిదండ్రుల పేరును నిలబెడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు మల్లికార్జున్ , జుక్కల్ మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య, బొంపెల్లి రాజు సెట్, బొంపెల్లి విజయ్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు టీచర్లు, పాల్గొన్నారు.



# శ్రీ చైతన్యలో టీచర్స్ డే వేడుకలు...

### ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



బాన్సువాడు బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ బాన్సువాడ శాఖలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, శ్రీధర్, ఏజీఎం హఫీజ్, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్.అశ్విని హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీహెచ్. అశ్విని మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి విజయానికి ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ విద్యార్థులు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి తమ గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతలను చాటుకున్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సంజీవ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ మమత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ సౌమ్యతో పాటు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోర్ మోటార్ల కేబుల్ దొంగతనం కేసును
## ఛేదించిన భిక్కనూర్ పోలీసులు



బతుకమ్మ భిక్కనూరు : భిక్కనూర్ మండలంలోని బస్వాపూర్, అంతంపల్లి, రామేశ్వర్ పల్లి గ్రామాల పరిధిలో జరిగిన బోర్ మోటార్ల కేబుల్ దొంగతనం కేసును భిక్కనూర్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన కట్టర్, ఇనుప రాడ్, మొబైల్ ఫోన్, రాగి తీగలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూర్ బస్టాండ్ వద్ద శనివారం వాహనాల తనిఖీ చేపడుతుండగా నలుగురు అనుమానాస్పదంగా కనిపించడంతో చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాల విషయం బయటపడిందన్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ దొంగతనం కేసును చురుగ్గా ఛేదించిన ఎస్ఐ అనిల్, సీసీఎస్ కామారెడ్డి మరియు భిక్కనూర్ పోలీస్ సిబ్బందిని సీఐ నరేష్ అభినందించారు.



# శిరీషను హత్య చేసి అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి..

### ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి డిమాండ్...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : శిరీషను హత్య చేసి అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి డిమాండ్ చేశారు. శనివారం రుద్రూర్ మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడుతూ.. ఆగస్టు 28వ తేదీన హైదరాబాదులో నర్సుగా పని చేస్తున్న ఒక గిరిజన అమ్మాయి శిరీషను రాఖీ పౌర్ణమి రోజు ఆమె తోటి స్నేహితులు వారి సొంత గ్రామాలకు వెళ్ళగా ఆమె ఉంటున్న క్వార్టర్స్ లోకి వారి క్వాటర్స్ ముందు మెకానిక్ షాప్ లో పనిచేసే యండి.సనావుల్లా కిటికీ గుండా లోపలికి ప్రవేశించి ఆమెపై దాడి చేసి కొట్టి చంపి హత్యాచారము చేయడం జరిగిందన్నారు. హత్య చేసి అత్యాచారం చేసిన ఎండి. సనావుల్లాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సమాజంలో చాలా మార్పు జరగాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లతా, లలిత, శోభ, భూలక్ష్మి, అనురాధ,లక్ష్మి, సావిత్రి, శంకరమ్మ సుజాత, అనసూయ, రమా,సునంద, సరోజ, పోషకళ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

### పోలీసు కమిషనర్ సాయిచైతన్య

ఆర్మూర్, బతుకమ్మ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య సూచించారు. శనివారం ఆర్మూర్ లో గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని ఆర్మూర్ క్షత్రియ ఫంక్షన్ హాల్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ , భద్రతా ఏర్పాట్లు , శాంతిభద్రతలు , ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు , గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన , సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని , ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు , పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు , అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ , పార్కింగ్ , జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు ,





సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులు , సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కూడా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు , సమయాలను పాటించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు , వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు , వదంతులను నమ్మవద్దని , ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన మాలవ్య, ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి , ట్రాఫిక్ ఏ.సీ.పి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సీ.ఐ జాన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోని లహరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటేపల్లి వెంకట్ రెడ్డి, ఆర్మూర్ ఎస్సై రజనీకాంత్ ,బాల్కొండ ఎస్సై శైలందర్, మెండోరా ఎస్సై సుహాసిని, మున్సిపల్ కౌన్సిలర్లు , సర్పంచులు , సార్వజని గణేష్ మండలి సభ్యులు , గణేష్ మండలి నిర్వాహకులు , ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలను నృత్యాలు పాడిన పాటలను తిలకించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులు, స్నేహ సొసైటీలో ఉపాధ్యాయ విధులు నిర్వర్తిస్తున్న వారిని శాలువలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ దివ్యాంగ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో తెలియని దివ్యాంగ విద్యార్థులకు చదువు చెప్పడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన స్నేహ సొసైటీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మొదట ఇక్కడి మానసిక, అంద దివ్యాంగ విద్యార్థులను చూసినప్పుడు ఎలా తట్టుకోగలను వీరికి ఏ విధంగా చదువు చెప్పగలను అనే ఆలోచన వచ్చినప్పటికీ కూడా పాఠశాల ప్రిన్సిపాల్, నిర్వాహకుల ప్రోత్సాహంతో చెప్తూ ముందుకు సాగడం సంతోషకర మన్నారు. అలాగే ఆయా ప్రభుత్వ పాఠశాలల నుండి విచ్చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని రకాలుగా శారీరకంగా మానసికంగా బాగుండి ఆర్థిక పరంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం అన్ని ఉన్నప్పటికీ కూడాను సాధారణ విద్యార్థులను ఏ విధంగా చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పేందుకు ఎంతో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాంటిది స్నేహ సొసైటీలో




ఉన్న దివ్యాంగ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో, చదువుతోపాటు పాటలు పాడడం, నృత్యాలు చేయడం, ఇతరత్రా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. భగవంతుడు శరీరానికి లోపం ఇచ్చి ఉండొచ్చు గాని వారిలో మేధోసంపత్తి అనేది చాలా దాగి ఉందని స్పష్టం చేశారు. అలాంటి మేధో సంపత్తిని స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రోత్సాహం అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను, స్నేహ సొసైటీ ఉపాధ్యాయులను స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతిలను ఘనంగా శాలువలతో సన్మానించారు. అలాగే దివ్యాంగా మానసిక విద్యార్థులు తమ గురువైన స్నేహ సొసైటీ కార్యదర్శిని, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటంతో ఘనంగా సన్మానించారు.

# మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ మృతి

### ఆయన మృతి పట్ల పలువురు నాయకుల దిగ్భాంతి

మద్నూర్ బతుకమ్మ :మద్నూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల పలువురు నాయకులు మండల ప్రజలు ద్విగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుడు ప్రజ్ఞ కుమార్ ఎంపీపీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న



సమయంలో ఎంపీపీగా కొనసాగారు. ఆయన ఎంపీపీ గా ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నారు. జుక్కల్ ఎమ్మెల్యేగా అరుణాతార కొనసాగిన కాలంలో చిన్న వయస్సులోనే ఎంపీపీ పదవి సాధించడం అప్పట్లో ప్రజ్ఞకుమార్ చిన్న వయసులోనే ఎంపీపీ కావడం ఆయనకు ప్రతి ఒక్కరు అభినందించారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ శనివారం అకాల మరణం చెందడం బంధుమిత్రులకు వివిధ పార్టీల నాయకులకు మండల ప్రజలకు దిగ్భంతిని కలిగించింది. ఆయన మృతి పట్ల పలువురు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

# సాయంత్రం సమయంలో స్నాక్స్ తినాలని ఉంటే.. ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోండి..

సాయంత్రం 5 గంటల సమయంలో ఆకలి వేయగానే చాలామంది వెంటనే ప్యాకెట్ స్నాక్స్, బిస్కెట్లు లేదా ఇతర ప్రాసెస్డ్ ఆహార పదార్థాల వైపు మొగ్గుచూపుతుంటారు. అయితే ఆకలినీ తీర్చుకోవడానికి తప్పనిసరిగా ప్యాకెట్ ఫుడ్‌నే ఆశ్రయించాల్సిన అవసరం లేదు. మన ఇంటి వంటగదిలోనే ప్రోటీన్, ఫైబర్‌తో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఎన్నో ఆరోగ్యకరమైన స్నాక్స్ ఉన్నాయి. వీటిని సుల భంగా తయారు చేసుకోవచ్చు. వేయించిన శనగలు (భునా చనా) సాయంత్రం ఆకలి తీర్చుకోవడానికి మంచి ఎంపిక. ఇవి కరకరలాడుతూ ఉండడమే కాకుండా ప్రోటీన్, ఫైబర్‌కు మంచి వనరు. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో ఇవి సహాయపడతాయి. ఆఫీసులో లేదా ఇంట్లో చిన్న మొత్తంలో గాలి చొరబడని డబ్బాలో పెట్టుకుని తినవచ్చు. రుచికి కొద్దిగా నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి లేదా కారం కలుపుకోవచ్చు. అయితే పెద్ద ప్యాకెట్ నుంచి నేరుగా తినకుండా, ముందుగానే చిన్న పరిమాణంలో తీసుకోవడం మంచిది.మఖానా, పల్లీల చాట్..
మఖానా, పల్లీలతో తయారు చేసే చాట్ కూడా సాయంత్రం వేళకు రుచికరమైన, పోషకమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది. ప్యాకెట్‌లో దొరికే ఎక్కువ ఉప్పు కలిగిన స్నాక్స్‌కు బదులుగా వేయించిన మఖానాను తీసుకోవచ్చు.
వేరుశనగలు ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. వేయించిన మఖానా, వేరుశనగలను కొద్దిగా నెయ్యి, అవసరమైన మసాలాలతో కలిపి సులభంగా చాట్‌లా తయారు చేసుకోవచ్చు. అయితే ఈ కాంబినేషన్‌ను ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది కాబట్టి పరిమాణంపై నియంత్రణ అవసరం. ఒక గుప్పెడు సరిపోతుంది. ఆకలి ఎక్కువగా ఉన్నప్పుడు పనీర్ ముక్కలు కూడా సులభమైన ప్రోటీన్ రిచ్ స్నాక్‌గా ఉపయోగపడతాయి. పనీర్‌ను నేరుగా తినవచ్చు లేదా తవాపై స్వల్పంగా వేడి చేసి, కొద్దిగా మసాలా కలుపుకోవచ్చు. ఇందులోని ప్రోటీన్ కడుపు నిండిన అనుభూతిని పెంచడంలో సహాయపడటంతో పాటు భోజనాల మధ్య వచ్చే చిరుతిండి కోరికలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. మొలకెత్తిన పెసలు కూడా పోషకాలు సమృద్ధిగా ఉండే మరో మంచి ఎంపిక. వీటిలో ప్రోటీన్, ఫైబర్‌తో పాటు పలు విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఉడికించిన పెసర మొలకలకు టమాటా, ఉల్లిపాయ, నిమ్మరసం, చాట్ మసాలా కలిపి త్వరగా చాట్ తయారు చేసుకోవచ్చు. ఇది తేలికగా, రుచికరంగా ఉండటంతో పాటు సాయంత్రం ఆకలిని తీర్చే పోషకమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

**సత్తు పానీయం..**

వేయించిన శనగపిండితో తయారయ్యే సత్తు పానీయం కూడా సాయంత్రం వేళకు మంచి ప్రత్యామ్నాయం. చల్లటి నీటిలో సత్తు, నిమ్మరసం, జీలకర్ర కలిపి సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇది ప్రోటీన్, ఫైబర్‌ను అందించడంతో పాటు చక్కెర ఎక్కువగా ఉండే ప్యాకెట్ పానీయాలకు బదులుగా మరింత పోషకమైన ఎంపికగా నిలుస్తుంది. కాబట్టి సాయంత్రం 5 గంటల సమయంలో ఆకలి వేసినప్పుడు వెంటనే ప్యాకెట్ స్నాక్స్ వైపు వెళ్లాల్సిన అవసరం లేదు. భునా చనా, మఖానా–వేరుశనగ చాట్, పనీర్, మొలకలు, సత్తు వంటి మన దేశీయ ఆహార పదార్థాలతోనే రుచికరమైన, కడుపు నింపే, పోషకమైన సాయంత్రం స్నాక్స్‌ను సులభంగా సిద్ధం చేసుకోవచ్చు.

# అనుమతి లేకుండా చెట్లను నరికితే చట్టరీత్యా చర్యలు

### వాల్టా చట్టంను ఉల్లంగించిన వ్యక్తికి జరిమానా

మాక్లూర్, బతుకమ్మ :అనుమతి లేకుండా చెట్లను నరికినందున మాక్లుర్ మండలంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన బోనకర్ శ్రీనివాస్ అనే వ్యక్తికి వాల్టా యాక్ట్ ప్రకారం అటవీశాఖ అధికారులు 18 010 జరిమానా విధించినట్లు ఆర్మూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా చెట్లను నరికితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, తగిన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎవరూ అనుమతి లేకుండా చెట్లను నరికివేయవద్దని సూచించారు. గ్రామాల్లో నివసించే ప్రజలు ఇష్టానుసారంగా చెట్లను నరక కూడదని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మామిడిపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అశోక్ కుమార్, మామిడిపల్లి బీట్ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.